నవభూమి
జిల్లా అనుబంధం
14 నవంబర్,2024 గురువారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

### మాదక ద్రవ్యాల నియంత్రణ

# ప్రతి ఒక్కరి బాధ్యత



**విజయనగరం –నవభూమి:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టీ సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువతను చైతన్య పరిచేందుకు తీసుకొచ్చిన సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం సదస్సు ఏర్పాటు చేశారు. డీఐజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విశాఖ రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లోనూ సంకల్పం కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు రూపొందించిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా పోలీసుశాఖ గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి రోజు చర్యలు చేపడుతోందన్నారు. ఇటీవల కాలంలో పదివేల ఎకరాల్లో గంజాయి పంటను నాశనం చేసి మూడు వేల మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. గంజాయి పండించే రైతులను గుర్తించి ప్రత్యామ్నాయ పంటలను పండించేందుకు విత్తనా లను, మొక్కలను ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచితంగా అందించామన్నారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం శృతి మించితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డ్రగ్స్ నుంచి బయట పడేందుకు కళాశాలల్లో యాంటీడ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. డ్రగ్స్ గురించి సమాచారం అందించేందుకు కళాశాలలో డ్రాప్ బాక్స్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల మాట్లాడుతూ, ఎక్కువగా యువత మాదక ద్రవ్యాల ప్రభావానికి గురి అవుతూ, భవిష్యత్తును నాశనం చేసుకుంటోంద న్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, డాక్టర్ మల్లిక, డీఎస్పీలు శ్రీనివాసరావు, సీఐలు శ్రీనివాసరావు, లీలారావు, ఆర్‌వీఆర్‌కె చౌదరి, సూరినాయుడు, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఐజీ పూసపాటిరేగ పోలీస్‌స్టేషన్‌ను విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టీ బుధవారం సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ముఖ్యమైన విషయాలను స్టేషన్‌కు తెలియజేయాలని, గ్రామాల్లో బెల్ట్ దుకాణాలపై సమాచారాన్ని తెలపాలని సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

# స్పష్టమైన నివేదిక ఇవ్వాలి



2

### ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలకు

# రాజకీయ ప్రతినిధులు సహకరించాలి




కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం. నవంబర్ 13.( నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపా ధ్యాయ శాసనమండలి ఎన్నికలు శాంతియుత వాతావరణంలో పారదర్శ కంగా సజావుగా నిర్వ హించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందిం చాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి టీచర్ ఓటర్లు, ఎన్నికల షెడ్యూలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పన వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన సోమవారం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిందని నామినేషన్లు స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 18 సోమవారంగా నిర్ణయించడం జరిగిందన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఈ నెల 19న మంగళవారం ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 21 మంగళవారంగా నిర్ణయించారన్నారు. డిసెంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. తదుపరి డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 12 మంగళవారంతో ముగియనున్నదన్నారు. ఈ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,209 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుషులు 2,125 మంది కాగా, స్త్రీలు1,084 మంది ఉన్నారని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలు ఆలమూరు మండలానికి సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశపు హాలు, మండపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలు, కపిలేశ్వరపురం మండలంలో క్లర్క్ రూమ్, ఎంపీడీవో కార్యాలయం, రాయవరం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రామచంద్రపురం మండలంలో పాత తాసిల్దార్ కార్యాలయం, కె.గంగవరం మండలంలో ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలు, ఆత్రేయపురం మండలంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం, రావులపాలెం మండలంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు, ఐ.పోలవరం మండలంలో మీటింగ్ హాల్ గ్రామ పంచాయతీ కార్యాలయం, ముమ్మి డివరం మండలంలో స్టాఫ్ రూమ్ ఎంపీడీవో కార్యాలయం, అయినవిల్లి మండలంలో ఎంపీపీ కార్యాలయ సమావేశపు హాలు, కొత్తపేట మండలంలో గ్రామ సచివాలయం-4 (ఎంపీడీవో కార్యాలయం)నందు, పి.గన్నవరం మండలంలో ఎంపీడీవో ఆఫీస్ సమావేశపు హాలు, అంబాజీపేట మండలంలో జడ్పీ హైస్కూల్ ఓల్డ్ ఆర్ సి సి భవనము రూమ్ నెంబర్ 21 నందు, అమలాపురం మండలానికి సంబంధించి సర్వ శిక్ష అభియాన్ భవనం తూర్పు సైడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు, మామిడికుదురు మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో, రాజోలు మండలంలో (తాసిల్దార్ కార్యాలయం) మండల రిసోర్స్ కేంద్రం ఉత్తర సైడు రూమ్ నందు, మల్కిపురం మండలంలో ఎంవిఎన్ జేఎస్ అండ్ ఆర్వీఆర్ కాలేజ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, మల్కిపురం రోసా-2.0 బ్లాక్ భవనం తూర్పు సైడు రూమ్ నెంబర్-2 నందు, సఖినేటిపల్లి మండలంలో మండల రిసోర్స్ భవనము నందు, అల్లవరం మండలంలో సౌత్ రన్ వింగ్ మండల పరిషత్ కార్యాలయం నందు, ఉప్పలగుప్తం మండలంలో మండల పరిషత్ అధ్యక్షులు రూమ్ నందు, కాట్రేనికోన మండలంలో ఎంపీడీవో కార్యాలయపు సమావేశపు మందిరం నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ కేంద్రాలు నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ ఇంచార్జ్ వి.మదన్మోహన్రావు రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి తరఫున దూరి రాజేష్, తెలుగుదేశం తరఫున అల్లాడి స్వామి నాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున వడ్డీ నాగేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరఫున భవాని, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఉప తాసిల్దార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవరంలో పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాగంటి



**దెందులూరు నవంబర్ 13 నవభూమి** గోపన్నపాలెం గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ వాహనదారులు రైతులు ఇబ్బందులు పడకుండా దగ్గరలో వేగవరంలో ఇండియన్ పెట్రోల్ బంకును 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని గోపన్న పాలెం గ్రామం మాజీ సర్పంచ్. దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్(మిల్లు బాబు )అన్నారు. బుధవారం దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయితీ శివారు వేగవరం లో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మారగాని సత్యనారాయణ. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. పార్టీ నాయకులు గౌడ్ సంఘం దెందులూరు నియోజవర్గ అధ్యక్షులు కొనకళ్ళ శివమణి గౌడ్ లతో కలిసి వేగ వరంలో ఇండియన్ పెట్రోల్ బంకును ను దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనుగు కేబుల్ శీను.తెలుగుయువత నాయకుడు బొర్రా చందు. టిడిపి నేతలు పాల్గొన్నారు

## కొవ్వలి అంగన్వాడి కేంద్రంలో మిషన్ శక్తిపై అవగాహన సదస్సు

### స్త్రీ శిశుసంక్షేమ శాఖ సిడిపిఓ కే విజయలక్ష్మి

**దెందులూరు నవంబర్ 13 నవభూమి** బాలలు వారి యొక్క హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పెదపాడు ప్రాజెక్టు అధికారి (సిడిపిఓ) కే విజయలక్ష్మి అన్నారు. బుధవారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని అంగన్వాడీ కోడ్ నెంబర్ 158 కేంద్రంలో మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కోఆర్డినేటర్ నిర్మల అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో చట్టాలు బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమాన్ని సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడంతో పాటుగా గర్భిణీ బాలింతలకు పాలు గుడ్డు, పౌష్టికాహారం పూర్తి భోజనం అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ లక్ష్యాలు కనుగొనంగా ముందుకు వెళ్తున్నాయని ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగవేణి కిషోర్ బాలికలు బాలింతలు గర్భిణీలు, సిబ్బంది పాల్గొన్నారు





### ల్యాండ్ బ్యాంక్ కొరకు భూమిని గుర్తించి తహసిల్దార్లు

# స్పష్టమైన నివేదిక ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :** ల్యాండ్ బ్యాంక్ కొరకు భూమిని గుర్తించి తహసిల్దార్లు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.ల్యాండ్ బ్యాంక్,స్మశాన భూముల సమస్య,ఎస్టీలకు ఆధార్ నమోదు ప్రక్రియపై రెవెన్యూ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఖాళీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ భూములను అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.ఇందుకోసం ఖాళీ భూములను సిద్ధం చేయాలన్నారు.ముఖ్యంగా పెట్రోల్ బంకులు వంటివి రెవెన్యూ ఆధీనంలోనే ఉండేలా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.తద్వారా ఆదాయ వనరులు పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.ప్రస్తుతం బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 203.63 ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్నట్లు ఆర్డీవో పి.గ్లోరియా కలెక్టర్ దృష్టికి తెచ్చారు.రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో 98 ఎకరాలు ఉండగా,చీరాల రెవిన్యూ డివిజన్ పరిధిలో 90.38 ఎకరాల భూమి ఉందని ప్రాథమికంగా నివేదిక అందించారు.పది రోజుల్లో పూర్తి వివరాలను ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు.ఖాళీ భూములు లేవని చెప్పిన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తామన్నారు.ఆ సమయంలో ఖాళీ భూములు కనిపిస్తే సంబంధిత మండలాల్లోని రెవెన్యూ అధికారుల నిర్లిప్తపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.సర్వే జాగ్రత్తగా చేయాలన్నారు.ఆధార్ కార్డులులేని ఎస్టీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన ఆధార్ కార్డులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 2,506 మంది ఎస్టీలు ఆధార్ కార్డులు లేనట్లు గుర్తించామన్నారు.ప్రత్యేక డ్రైవ్ ద్వారా అందులో 1,311 మందికి ఆధార్ కార్డుల కొరకు నమోదు ప్రక్రియ చేపట్టామన్నారు.చీరాలలో 418 మందికి, బాపట్లలో 323 మందికి, రేపల్లెలో 570 మందికి నమోదు పూర్తయిందన్నారు. 255 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు.ఆధార్ కార్డుల సర్వే ప్రక్రియ పూర్తయిన తదుపరి మండలానికి మూడు ఎస్టీ కుటుంబాలను దత్తతు తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వర్తింప చేయాలన్నారు.అమలులో ఉన్న పథకాలను వారికి చేరేలా ప్రతి మండల తహసిల్దార్ చర్యలు తీసుకోవాలన్నారు.ప్రకృతి విపత్తు సమయంలో మడ అడవులు సంరక్షణగానూ,సముద్రపు అలల దాటి నుంచి కాపాడుతాయని కలెక్టర్ చెప్పారు.తీర ప్రాంతాలలో మడ అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఆ మొక్కలు పెరిగే ప్రాంతాలను జాగ్రత్తగా సంరక్షించాలన్నారు.స్మశాన వాటికకు అవసరమైన భూములు గుర్తించాలన్నారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీలకు స్మశాన భూములు లేవనే ఫిర్యాదులు రాకుండా భూమి కేటాయించాలన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 20వ తేదీలోగా ముగుస్తుందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.అప్పటిలోగా వచ్చిన దరఖాస్తుల విచారణ సత్వరమే పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం బాపట్ల, కర్లపాలెం, నిజాంపట్నం మండలాలలో ఓటర్ దరఖాస్తుల విచారణ జాప్యం జరగడంపై ఆరా తీశారు. జిల్లాలోని ఇసుక, బుసక, గ్రావెల్ ని ఎస్కవేషన్ యంత్రాలతో తవ్వకాలకి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు.ఇసుక తవ్వకాలకు ఎద్దుల బండి,ట్రాక్టర్లకు మాత్రమే అనుమతులు ఇచ్చామన్నారు.ఉచిత ఇసుక విధానంపై ఆరోపణలు వచ్చిన,నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్,రామలక్ష్మి, మండలాల నుంచి తహసిల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు,మరుగుదొడ్లు

# తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల నవభూమి- :** ప్రతి అంగన్వాడీ కేంద్రానికీ తాగునీరు,మరుగుదొడ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లపై అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ చాంబర్లో బుధవారం ఆయన సమీక్షించారు.అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అసౌకర్యం లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు.తాగునీటి సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాలు జిల్లాలో 458 ఉన్నాయన్నారు. మరుగుదొడ్లు లేని అంగన్వాడీ కేంద్రాలు 190 ఉన్నాయన్నారు.కనీస సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు.ఒక కేంద్రంలో ఒక మరుగుదొడ్డి నిర్మాణం కొరకు రూ.36,000 లు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల కొరకు రూ 68.40 లక్షలు నిధులు విడుదలయ్యాయన్నారు.అలాగే తాగునీటి కొళాయిలు ఏర్పాటు కొరకు ఒక్కొక్క కేంద్రానికి రూ.17,000లు చొప్పున నిధులు కేటాయించిందన్నారు.458 కేంద్రాలకు రూ.77.86 లక్షలు నిధులు విడుదలయ్యాయని వివరించారు.తాగునీటి సౌకర్యానికి ప్రస్తుతం కేటాయించిన నిధులు చాలడం లేదని,దూరం నుంచి పైప్ లైన్ వేయడం లేదా బోర్లు వేయాల్సి వస్తుందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్‌కు నివేదించారు.అదనంగా రూ.45 లక్షలు నిధులు అవసరమని అంచనాలు వేసి కలెక్టర్ కు విన్నవించారు.15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఆయా పంచాయతీల అనుసంధానంతో అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.వేగంగా పనులు చేపట్టాలని,నిర్లిప్తం ఉండరాదని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పార్థసారథి కిడ్స్ పేరడైజ్ స్కూల్లో చిన్నారుల సందడి





**దెందులూరు నవంబర్ 13 నవభూమి** మండలంలోని గోపన్నపాలెం నాలుగు రోడ్ల కోడలు వద్ద ఉన్న శ్రీ పార్థసారథి కిడ్స్ పేరడైజ్ స్కూల్ లో చిన్నారి విద్యార్థులను పాఠశాలకు ఆకర్షించే విధంగా చక్కని క్రమశిక్షణతో రంగురంగుల బొమ్మలతోనూ ప్రయోగాత్మక విశ్లేషణ కథనాలతో శ్రీ పార్థసారథి కిడ్స్ ప్యారేజ్ స్కూల్ కరస్పాండెంట్ కానూరి బంగారు రాజు. డైరెక్టర్ కానూరి హర్ష ఆధ్వర్యంలో చిన్నారి పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ చిన్ననాటి నుండే పలు సాంస్కృతిక వేషధారణతో క్రమశిక్షణతో కార్యక్రమాలు నిర్వహిస్తూ వెళ్తున్నారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి

### అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,నంబర్ 13, (నవభూమి)::** అమరావతి ఏపీ శాసనమండలి సమావేశాల్లో కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పై తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళం విప్పారు.గత ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ కొరకు జీఓ 114 తీసుకువచ్చిందని,అయితే ఈ జీవో ప్రకారం కొన్ని డిపార్ట్మెంట్ ల్లో కొంతమంది ఉద్యోగులు మాత్రమే రెగ్యులర్ అయ్యారని తెలిపారు.ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న 3618 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు రెగ్యులర్ కాలేకపోయారని తెలియజేశారు.కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరినీ రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడుగా కోసిగి ఈరేష్



**కోసిగి.నవంబర్13 (నవభూమి)** ఏఐఎస్ఎఫ్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు గా కోసిగికి చెందిన వీరేశ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా 30 వ మహాసభలు ఆదోని పట్టణం లో వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించి అనంతరం ఆవరణంలో బారి బహిరంగ మహాసభ వేలాదిమంది విద్యార్థులతో జరిగింది ఈ మహాసభకు కర్నూలు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు నియోజకవర్గాలు నుంచి వేలాది మంది ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది అనంతరం నూతన ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షుడిగా కోసిగి యస్.ఈరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనకబడిన మారుమూల ప్రాంతం నుంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా నన్ను ఎన్నుకోవడానికి సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి అలాగే జిల్లా సమితికి కృతజ్ఞతలు తెలిపారు నాపైన ఉంచిన బాధ్యతను, జిల్లావ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై గలమెత్తి విద్యార్థులకు అన్నివేళలా ముందుండి ఉద్యమాలు నిర్వహిస్తానని వారు తెలియజేశారు

### చరిత్రకారుడు నశీర్ అహమ్మద్‌కు

# 'సాహితీ పురస్కారం' ప్రదానం




**నాంపల్లి/పిడుగురాళ్ల–నవభూమి:** అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించిన సాహితీ పురస్కారాన్ని ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ మంగళవారం రాత్రి స్వీకరించారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు అధ్యక్షతన డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ నశీర్ అహమ్మద్ (వచన రచన) రచించిన " ఆజాద్ హింద్ ఫౌజ్ : ముస్లిం పోరాట యోధులు" గ్రంథంతోపాటు శ్రీయుతులు పెండ్యాల కిషన్ శర్మ (పద్య కవిత), శ్రీమతి మెర్సీ మార్గరేట్ (వచన కవితా), వెల్దివెల్లి రాజమౌళి (బాల సాహిత్యం), కొట్టం రామకృష్ణారెడ్డి (కథ/ కథానిక), డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ (నవల), శ్రీమతి పి. ఎ దేవి (నాటకం), గురుమూర్తి గుబిలి (అనువాదం), డాక్టర్ చాగంటి తులసి (రచయిత్రి ఉత్తమ రచన) లు వెలువరించిన మరో తొమ్మిది గ్రంథాలకు 2022 ఎడాదికిగాను సాహితీ పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా సయ్యద్ నశీర్ అహమ్మద్ మాట్లాడుతూ తాను మూడు దశాబ్దాల కాలంలో రచించిన గ్రంథాలను ఎంపిక చేసిన ప్రభుత్వ – ప్రయివేటు గ్రంథాలయాలకు, ఎంపిక చేసిన చరిత్ర అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, జర్నలిస్టులకు "చిరుకానుక"గా అందింస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ఆసక్తిగల పాఠకులకు ఈ గ్రంథాల పిడిఎఫ్ ఫైళ్ళను కోరిన ఉచితంగా అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కూడా తమ గ్రంథాలను ఎంపిక చేసిన గ్రంథాలయాలను ఆసక్తిగల పాఠకులకు అందజేయగలమని నశీర్ అహమ్మద్ ప్రకటించారు. ప్రస్తుత "ఆజాద్ హింద్ ఫౌజ్ ముస్లిం పోరాట యోధులు" గ్రంథాన్ని తన బాల్యమిత్రులు సుప్రీం కోర్టు విశ్రాంత సెక్రటరీ జనరల్ వేదాంతం సితారామావధాని ప్రోత్సాహం, ఆర్థిక సహకారంతో ప్రచురితం అయ్యిందన్నారు. ఈ గ్రంథాన్ని ఎంపికచేసిన పలు గ్రంథాలయాలను, ఆసక్తిగల పాఠకులకు కానుకగా అందించామని నశీర్ అహమ్మద్ సభాముఖంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా ప్రభుత్వ పూర్వపు సలహాదారు డాక్టర్ కె వి రమణాచారి %ఖూూ% ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు మాట్లాడుతూ పురస్కారం కోసం మొత్తం 300 గ్రంథాలను పరిశీలించి వివిధ సాహిత్య ప్రక్రియలలో పది పుస్తకాలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వై. రెడ్డి శ్యామల పాల్గొనగా విశ్వవిద్యాలయం సహాయ సంచాలకులు రింగు రామమూర్తి పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముందు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు పలు కళా – సాంస్కృతిక కార్యక్రమాలను జనరంజకంగా ప్రదర్శించారు.

### పెరుగుతున్న నిత్యావసర ధర తగ్గించాలి

# సిపిఎం డిమాండ్

**మాడుగుల నవంబర్ 13 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిత్యవసర ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ నాయకులు ధరలు విపరీతంగా పెరిగిన చూసి చూడనట్టు పట్టించకపోయేటటు వంటి తీరు కనిపిస్తా ఉంది అని సిపిఎం పార్టీ దేవరాపల్లి మండల కార్యదర్శి బి.టీ.దొర డిమాండ్ చేశారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏ రకంగా బ్రతకగలరని నిలదీసి అడిగేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు. పెరుగు తున్న నిత్యవసర ధరలు తగ్గాలని దేవరపల్లి మండలం చింతలపూడి పంచాయతీలోని వివిధ గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు, పప్పు,నూనె, విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని, స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని, దళిత, గిరిజన, మహిళలపై అత్యాచారాలు జరగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, సెల్ఫోన్ రీఛార్జ్ ధరలు తగ్గించాలని కోరారు. అలాగే మొన్న జరిగిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తరాంధ్ర జిల్లాలకు తీవ్రమైన ద్రోహం జరిగిందని అన్నారు.గిరిజన విద్యార్థులకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం మాట ఊసే లేదన్నారు.అలాగే ఈ నెల 14 వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో జరిగే ఎమ్మార్వో ఆఫీస్ ధర్నాలకు సిద్ధం కావాలని పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొలగుమ్మి ఎరునాయుడు, సోం బాబు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చింతలపాటి మూర్తి రాజును ఆదర్శంగా తీసుకోవాలి




**దెందులూరు నవంబర్ 13 నవభూమి** విద్యార్థులందరూ క్రమశిక్షణతో బాగా చదువుతూ విద్య వ్యాప్తికి చింతలపాటి సీతారామ వరప్రసాద్ మూర్తి రాజు తీసుకున్న చర్యలను విద్యార్థులు గుర్తించుకుని మూర్తి రాజు ఆశయ సాధన కోసం విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెందాలని ఏలూరు నగర ప్రముఖులు మేత అజయ్ బాబు. ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శీను అన్నారు. బుధవారం ఏలూరు జిల్లా ఏలూరులోని ఆదివారం పేట ప్రభుత్వ పాఠశాలలో చింతలపాటి సీతారామ వరప్రసాద్ మూర్తి రాజు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ప్రిన్సిపాల్ హెచ్ఎం తోపాటు నగర ప్రముఖులు మేత అజయ్ బాబు కాకర్ల శీను మూర్తి రాజు విగ్రహానికి పూలమాలనేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## 21న మాదిగల ఆత్మీయ సదస్సు విజయవంతం చెయ్యండి



**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బట్టుపాలెం గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 21న రాజమండ్రి ఆనం కళావేదికలో జరుగు మాదిగల ఆత్మీయ సదస్సు కరపత్రాలను మండల సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పలివేల రాంబాబు మాదిగ ముఖ్య అతిథిగా కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి రాజమండ్రి సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బట్టుపాలెం గ్రామ ఎమ్మార్పీఎస్ సెక్రటరీ పలివెల రాజబాబు లంక సత్తిబాబు కొల్లి కృష్ణ ఉ%శీ%దుర్తి సంజీవ్ జొన్నాడ సత్యనారాయణ లంక శ్రీను సత్తాల నాగరాజు సవరపు కిషోర్ నందు రవి వంగలపూడి కుమార్ లంక రాజేష్ విజయ్ భాస్కర్ పలివెల సుధీర్ జొన్నాడ రాజు ఉండ్రాజవరపు రమేష్ వంగలపూడి ప్రవీణ్ జొన్నాడ సామ్యూల్ పాల్గొన్నారు

## సిఎం దృష్టికి మాడుగుల నియోజక వర్గం సమస్యలు



**మాడుగుల నవంబర్ 13 నవభూమి** మాడుగుల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నీ బుధవారం మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి అమరావతి లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాడుగుల నియోజక వర్గం వెనకబడినతనం గురించి తెలియజేసారు. అలాగే మాడుగుల నియోజక వర్గం లో చేయాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఆయన తో చర్చించారు. ఈ విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. అలాగే వెనకబడిన మాడుగుల అభివృద్ధి కి అన్ని విధాలుగా సహాయ సహకరాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

### రావూస్ కళాశాలలో మహిళా

# సాధికారతపై అవగాహన సదస్సు

- బేటి బచావో బేటి పడావో నినాదంతో ముందుకెళ్లాలి
- మహిళలపై జరుగుతున్న దాడులను రాజ్యాంగంకల్పించిన చట్టాల ద్వారా తిప్పి కొట్టాలి




**ఎమ్మిగనూరు, నవంబర్ 13 (నవాభూమి)** ఎమ్మిగనూరు పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన మహిళా సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు సిడిపిఓ సఫారీనోసబేగం, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ప్రొబెషన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, ఎమ్మిగనూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ.సుధావతి, సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ ఇ.లింగన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల సిడిపిఓ సఫారీనోస బేగం మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆడపిల్లకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా మహిళా శిశు సంక్షేమం కృషి చేస్తుందని కళాశాల మహిళా విద్యార్థులకు గుర్తు చేశారు. సమాజంలోబాల్యవివాహాలు, వరకట్నం, గృహహింస, పుట్టిన పసిగుడ్డునుండి వృద్ధాప్య మహిళ వరకు లైంగిక దాడులు, మహిళా కిడ్నాప్లు లాంటి అరాచకాల మధ్య ప్రతి మహిళ నలిగిపోతుందని వీటిని ఎదుర్కోవడానికి రాజ్యాంగం కల్పించిన వివిధ రకాలైన మహిళా చట్టాల ద్వారా రక్షణ పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి మహిళ వివిధ అరాచక దాడుల నుండి తన్ను తాను కాపాడుకోవడానికి 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయ్యొచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి మహిళ బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ముందుకెళ్లాలి. మహిళకు విద్య ద్వారానే ధైర్యం, జ్ఞానము, మంచి ప్రవర్తన అలవర్తోందని విద్య పట్ల దృష్టి సారించాలని విద్యార్థులను కోరారు. అదేవిదంగా డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ప్రొబేషన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లల మీద జరుగుతున్న లైంగిక దాడులకు కారణాలేవనగా ప్రస్తుతం ఉన్న మొబైల్స్, వివిధ అశ్లీల చిత్రాలు, స్త్రీని భోగి వస్తువుగా చూడడం వల్లే ఇటువంటి అత్యాచారాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి దాడుల నుండి రక్షించుకోవడానికి భారత రాజ్యాంగం ఫోక్సోచట్టం (లైంగిక నేరాలు నుంచి బాలికలను రక్షించే చట్టం - 2012), జెజె చట్టం(పిల్లల సంరక్షణ మరియు రక్షణ చట్టం-2015), లాంటి చట్టాలు కల్పించిందని విద్యార్థులకు చట్టాలపట్ల అవగాహన కల్పించారు. మీ మీద దాడులు జరిగినప్పుడు ముందుగా తల్లిదండ్రులకు, ఆ తరువాత కళాశాల అధ్యాపకులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినవారికి కళాశాల యాజమాన్యం చిరుసన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, కల్చరల్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ విజయ్ కుమార్, స్క్రిప్ట్ రైటర్ పాలరాజ్, సీనియర్ అద్యాపకులు గోరంట్ల, మహిళా అధ్యాపకురాలు నందిని,అన్నపూర్ణ, శృతి ప్రియా,సంధ్య, ఈరేశ్వరి, లతోపాటు కళాశాల మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భిణులపై దృష్టి సారించాలి

**బెలగాం-నవభూమి:** జిల్లాలోని హైరి స్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వి.కరుణ అన్నారు. జిల్లాలోని రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవా రం పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రితో పాటు బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంసీహెచ్, ట్రైబుల్ సెల్లో రోగుల వివరాల రికార్డును పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు బాగున్నాయని, మరింత మెరు గైన వైద్యం అందించేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. డీఎంహెచ్వో విజయపార్వతి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వాగ్దేవి, వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అ?ధికారి డా.వినోద్ పాల్గొన్నారు. సమస్యలపై అధికారులకు తెలియజేస్తా..పట్టణంలో వైటీసీలో నిర్వహిస్తున్న గిరిశిఖర గ్రామాల గర్భిణుల వసతి గృహాన్ని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వి.కరుణ మంగళవారం సందర్శించారు. గర్భిణులతో మాట్లా డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బం ది.. ఇక్కడ చాలా మందికి జీతాలు లేవని, డైట్ చార్జీలు అం దటం లేదని, కేవలం రూ.120తో గర్భిణికి పౌష్టికాహారం పెట్టడం ఎలా సాధ్యమని తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ విషయాలను పూర్తి స్థాయిలో ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకుని వెళ్తానని ఆమె తెలిపారు. ఆమె వెంట డీఎంహెచ్వో కె.విజ యపార్వతి, నోడల్ అధికారి వినోద్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ అప్పారావు, నీడ్ వేణుగోపా లరావు పాల్గొన్నారు. 108 సేవలపై ఫిర్యాదు జిల్లాలో 108 అంబులెన్స్లు సకాలంలో రావడం లేదని, దీనివల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కరుణకు పలువురు పీహెచ్సీ వైద్యులు ఫిర్యాదు చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా జరిగిన సమావేశంలో వైద్యులు స్వయంగా ఫిర్యాదు చేశారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవల్లో జాప్యం జరిగితే సహించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. ఇకపై ఇటువంటి ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఎఫ్ఆర్ఎస్లో లోపాలు సవరించండి ఎఫ్ఆర్ఎస్లో ఉన్న లోపాలను సవరించాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ఎస్ కిషోర్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం హెల్త్ కమిషనర్ కరుణకు వినతిపత్రం అందించారు. ఫేషియల్ రికాగ్నైజేషన్ సిస్టం వ్యతిరేకం కాదని, కానీ అందులో లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబరు నెలలో జీతాలు కోల్పోయి ఎన్హెచ్ఎం ఉద్యోగులకు జీతాలను చెల్లించాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు.



# 18న కర్నూలులోమాదిగ ఆత్మీయ సమ్మేళన సదస్సు

### హలో మాదిగ ఛలో కర్నూల్



**కోసిగి.నవంబర్13(నవభూమి)** ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ఈనెల 18 న సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కర్నూల్ కు రానున్నట్లు ,కర్నూల్ కోల్స్ కాలేజ్ గ్రౌండ్ నందు జరగబోవు మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ బుదవారం నాడు కోసిగిలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు విద్యార్థులు,ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్ఎఫ్ నాయకులు సమక్షంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి మాదిగ విద్యార్థి మరియు నాయకులు తమ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మాదిగలు కర్నూలుకు బయలుదేరి ఈ సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతకుంట సామెల్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప, తాలూకా కన్వీనర్ నాగరాజు, మండల అధికార ప్రతినిధి నరసింహులు, మండల ఉపాధ్యక్షులు ఈరన్న, అంజి నరసయ్య తిక్క స్వామి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది

# అమరావతిలో మంత్రిని కలసిన మణికేశ్వరం గ్రామస్తులు : అమరావతి



**మణికేశ్వరం,నవంబర్ 13 ( నవభూమి )** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామస్తులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను బుధవారం అమరావతి సచివాలయంలో కలిశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన మణికేశ్వరం శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలోని కార్తీక పౌర్ణమి వేడుకలకు పురస్కరించుకొని మంత్రిని గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వాసు, గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా, అంజయ్య, బడావలి, మౌలాలి తదితరులు ఉన్నారు.

# జిపిడిపిపై ప్రజా ప్రతినిధులకు అవగాహన సదస్సు

**మాడుగుల నవంబర్ 13 నవభూమి** మండల పరిషత్ కార్యాలయం లో సర్పంచుల కు , ఎంపీటీసీ లకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో ఈఓపిఆర్డీ కె.కరుణాకర్ మరియు కార్యాలయ ఏ ఓ గోపాల్ రావు సభ్యులకు ప్రణాళిక పై అవగాహన కల్పించారు గ్రామ అభివృద్ధి ప్రణాళిక ఏ విధంగా తయారీ చేసుకోవాలి అనే విషయం పై అవగాహన కల్పించారు.అలాగే ఎంపీపీ రాజారాం సభ్యులకు పలు సూచనలు చేశారు.అలాగే విద్యుత్ ఏ.ఈ సోలార్ విద్యుత్ గురించి కూడా వివరించారు.



# 9వ వార్డులో మున్సిపల్ కమిషనర్ పర్యటన



**బాపట్ల నవభూమి–** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని సామజిక పర్యటనలో భాగంగా 9వ వార్డులో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు.9వ వార్డు చిల్లర గొల్లపాలెంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించి వాడుకలో లేని రీడిరగ్ రూము ను పరిశీలించారు.వెంటనే దానిని బాగు చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని ఇంజనీరింగ్ సిబ్బంది ఆదేశించారు.మంచినీటి పైపులైను లేనందున త్రాగునీటికి ఇబ్బంది కలుగుతుందని వార్డు ప్రజలు కమిషనర్‌కి తెలుపగా తక్షణమే అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.18వ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఇస్లాంపేటలో ఉన్న ఈద్గాను ఆయన పరిశీలించారు. ఆయన వెంట అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్,రెవిన్యూ అధికారి షేక్ జబ్బార్ ఉన్నారు.

# మైనారిటీల ఆత్మబంధువు ముఖ్యమంత్రి చంద్రబాబు :బడ్జెట్ కేటాయింపు పై హర్షం వ్యక్తం

### రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి ఖలీలుద్దీన్



**గుంటూరు, నవంబర్ 13 ( నవభూమి)** మైనార్టీల సంక్షేమం కోసం 4376 కోట్లు కేటాయించడంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు బుధవారం ఉదయం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ ప్రయోజనం పొందే బడ్జెట్ను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు గత ప్రభుత్వం మైనారిటీలకు అన్యాయం చేసిందని ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి ఎత్తివేసిందని ఆయన మండిపడ్డారు కేవలం ఊకదంపుడు హామీలకు గత ప్రభుత్వం అలవాటు పడిందని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనారిటీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం తెలుగుదేశం ప్రభుత్వానికి ముస్లిం మైనారిటీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందని అన్నారు రాబోయే రోజుల్లో మరింత న్యాయం చేసే దిశగా కూటమి ప్రభుత్వ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబులు మైనారిటీలకు వెన్నంటే ఉంటారని ఆయన చెప్పారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీల పక్షపాతిగా బడ్జెట్ కేటాయింపుల ద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు.

# దేవరపల్లిలో విస్తృతంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### సభ్యత్వ నమోదు ద్వారా ప్రజలు ఆరోగ్య భీమా సౌకర్యం పొందవచ్చు

**మాడుగుల నవంబర్ 13 నవభూమి** మండలం లోని టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా జరుగుతోంది అని క్లస్టర్ ఇన్చార్జి గుళ్ళిపల్లి అర్జున్ , మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు తెలిపారు. దేవరాపల్లి గ్రామం లోని బీరక వీధి లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మండలం లోని అన్ని గ్రామాల లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు.అలాగే ప్రజలు టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా ఆరోగ్య భీమా సౌకర్యం పొందుతారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి , సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ , మాలిబాబు పంచాయితీ వార్డ్ మెంబర్లు , టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి ప్రణాళికపై మండల అధికారులకు శిక్షణ

### సీసీ రోడ్లు నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి.ఎండిఓ



**మాడుగుల నవంబర్ 13 నవభూమి** మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం ఎం.డి.ఓ కె.అప్పారావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రానున్న సంవత్సరం లో గ్రామాల్లో చేపట్టబోయేగ్రామ అభివృద్ధి కి వివిధ శాఖల అధికారులకు వారు చేపట్టాల్సిన పనులను నిర్దేశిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామాల్లో ముఖ్యంగా వెంటనే సీసీ రోడ్లు నిర్మాణాలు ప్రారంభించాలని ఆదేశించారు.

# తమ్మవరంలో పూడ్చిన మేజర్ కాలువను తిరిగి నిర్మించాలి



**తమ్మవరం, నవభూమి (నవభూమి)** కొరిసపాడు మండలం తమ్మవరం గ్రామంలో సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయ పంటల సాగు కొరకు గతంలో మేజర్ కాలువ ద్వారా సబ్ మెరైన్ నుండి మైనర్ కాలువ నిర్మాణం చేపట్టగా అదే గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మైనర్ కాలువను పూర్తిగా పూడ్చి వేసి అక్కడ జామాయిల్ సాగు చేస్తున్నారు. విషయాన్ని గ్రామానికి చెందిన బోయపాటి. చౌదరి ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా బుధవారం తమ్మవరం గ్రామానికి ఇరిగేషన్ అధికారులు ఈ.ఈ విశ్వమోహన్ స్వయంగా వచ్చి మైనర్ కాలువను సందర్శించి సంబంధిత రైతులతో మాట్లాడారు. వెంటనే కాలువలో పూడిక తీసి, కాలువను యధాతథంగా ఉండే విధంగా నిర్మించాలని సంబంధిత రైతులకు ఆదేశాలు జారీ చేశారు.

# మాడుగులలో 17 తేదీన అయ్యప్ప స్వామి భారీ అంబలం భజన

**మాడుగుల నవంబర్ 13 నవభూమి** గ్రామం లోని కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి వారి దీక్ష ధారుల ఆధ్వర్యం లో ఈ నెల 17 వ తేదీ ఆదివారం స్థానిక గాంధీ పార్క్ వద్ద అయ్యప్ప స్వామి వారి భారీ అంబలం భజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు స్థానిక అయ్యప్ప స్వామి దీక్ష దారుడు పాలకుర్తి సురేష్( ఎల్ ఐ సి సురేష్ )తెలిపారు. ఈ భజన కార్యక్రమానికి అయ్యప్ప స్వామి దీక్ష దారుల తో పాటు శివ మాల దీక్షా దారులు ,శ్రీ దుర్గా భవాని మాల దీక్ష దారులు పాల్గొని ఈ భజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

